

# సమంత మళ్ళీ బౌన్స్ బ్యాక్ అవ్వగలదా?

అనారోగ్య సమస్యలతో కొన్నాళ్ళు సినిమాలకు దూరంగా ఉన్న సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. ఇప్పుడు మళ్ళీ బిజీగా మారడానికి ప్రయత్నిస్తోంది. స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వడానికి చాలా కష్టపడుతోంది కానీ, సరైన సక్సెస్ మాత్రం దక్కడం లేదు. గతేడాది ఆమె హీరోయిన్ గా నటించిన 'ఖుషి', 'శాకుంతలం' వంటి రెండు పాన్ ఇండియా సినిమాలు తీవ్ర నిరాశ పరిచాయి. దీంతో రీసెంట్ గా వచ్చిన 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్ పై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. కానీ ఇది ఓటీటీ ఆడియన్స్ ను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయిందనే కామెంట్స్ వచ్చాయి. బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి సమంత నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ "సిటాడెల్: హనీ బన్నీ". 'ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' 'గన్స్ అండ్ గులాబ్స్' వంటి సక్సెస్ ఫుల్ సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం రాజ్ %డ% డీకే ఈ వెబ్ సిరీస్ ను రూపొందించారు. ఈ మధ్యనే సైలెంట్ గా అమెజాన్ ప్రైమ్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ కు వచ్చేసిన ఈ సిరీస్ కు, వీక్షకుల నుండి మిక్స్డ్ రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో చాలా వరకు నెగెటివ్ రివ్యూస్ కనిపించాయి. ఒకటి రెండు రోజులు ఈ సిరీస్ గురించి నెట్టింట సందడి కనిపించింది కానీ, ఆ తర్వాత ఎవరూ దీనిపై ఎక్కువగా మాట్లాడుకోలేదు. 'సిటాడెల్: హనీ బన్నీ' స్ట్రీమింగ్ స్టార్ట్ అయిన ఫస్ట్ డే మాత్రం సమంత కిస్ సీక్వెన్స్, ఆమె టాప్ తీసేసే క్లిప్పింగ్స్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చలు జరిగాయి. కానీ ఈ సిరీస్ లోని మిగతా అంశాల గురించి పెద్దగా డిస్కషన్ జరగలేదు. కాకపోతే సమంత వరకూ తన పాత్రకు న్యాయం చేసిందని, స్పై ఏజెంట్ గా యాక్షన్ సీన్స్ లో మెరిసిందని అభిమానులు కామెంట్స్ చేసారు. అయినప్పటికీ ఓవరాల్ గా ఈ సిరీస్ 'ఫ్యామిలీ మ్యాన్' రేంజ్ లో ఆకట్టుకోలేకపోయిందని, ఏమంత ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మయోసైటిస్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న సమయంలో సమంత కొంతకాలం విశ్రాంతి తీసుకుంది. 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్ తో డిజిటల్ స్పేస్ లోకి రావడంతో, బిగ్ స్క్రీన్ మీదకు ఎప్పుడు వస్తుందా? అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నిజానికి ఈ ఏడాది ఏప్రిల్ లో ఆమె బర్త్ డే సందర్భంగా 'మా ఇంటి బంగారం' అనే మూవీని అనౌన్స్ చేసి, ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేసింది. ఈ సినిమాని తన హెూమ్ ప్రొడక్షన్ లో త్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. కానీ ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు.





## క్యూట్ దివి

తెలుగు బిగ్ బాస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ దివి. అంతకు ముందు పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసిన దివికి పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ బిగ్ బాస్‌లో కొన్ని వారాలు ఉన్నా మంచి గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె బిగ్‌బాస్ వల్ల మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. ఎంత బిజీగా ఉన్న సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి వార్తల్లో నిలుస్తూ ఉంది. బిగ్ బాస్ తో వచ్చిన పాపులారిటీతో దివి సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. అంతే కాకుండా సోషల్ మీడియాలోనూ హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోయింగ్‌ను దక్కించుకుంది. ముఖ్యంగా ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోవర్స్ సంఖ్య ఉంది. కనుక ఈ అమ్మడు సోషల్ మీడియాలో స్టార్ అయింది. అయితే హీరోయిన్‌గా మాత్రం ఆఫర్ల కోసం వెయిట్ చేస్తోంది. వెబ్ సిరీస్‌ల్లో, చిన్న సినిమాల్లో ప్రస్తుతం నటిస్తున్న ఈమెకు పెద్ద సినిమాల్లో, ప్రముఖ హీరోల సరసన నటించే అవకాశాలు దక్కడం లేదు, చిరంజీవి ఆఫర్ ఇస్తానంటూ హామీ ఇచ్చి, అన్నట్లుగానే ఛాన్స్ ఇచ్చారు. చిరంజీవి ఇచ్చిన ఛాన్స్ ఆమె కెరీర్ కి పెద్దగా ఉపయోగపడలేదు. ప్రాముఖ్యత లేని పాత్ర ఇవ్వడంతో పాటు, నటించే స్కోప్ దక్కలేదు. చిరంజీవితో సన్నివేశాలకు ఛాన్స్ దక్కలేదు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి టాలీవుడ్ లో పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు మరిన్ని వస్తాయా అనేది చూడాలి. తెలుగు అమ్మాయి కాకుంటే వంసగా టాలీవుడ్‌లో హీరోయిన్ ఛాన్స్‌లు దక్కించుకునేంత అందం, ప్రతిభ ఉన్న దివికి ఇక్కడి అమ్మాయి కావడమే పెద్ద నేరం అన్నట్లుగా మారింది అంటూ ఆమె ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దివికి ఉన్న అందంతో తెలుగులో కాకుండా ఇతర భాషల్లో ప్రయత్నిస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. ఈసారి పెద్దగా స్కిన్ షో చేయకుండానే ఆకట్టుకుంది. బ్లాక్ షర్ట్ ధరించి భలే ఉందే అనిపించింది. లూజ్ హెయిర్‌తో క్యూట్ లుక్ లో బ్లాక్ షర్ట్ తో డిఫరెంట్ లొకేషన్‌లో మేకప్ పెద్దగా లేకుండా తీసుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో దివి చాలా బాగుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలపై మీరు ఒక లుక్ వేయండి.

## బికినీ బ్యూటీ దేవియాని.. సముద్రం తీరంలో ఇలా..

టాలెంటెడ్ నటి దేవియాని శర్మ స్టైలిష్ ఫోటోషూట్‌లతో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ఇక ఆమె మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజా ఫోటోల్లో ఆమె సముద్ర తీరంలో బికినీ ధరించి, దేవకన్యలా కనిపిస్తూ తన అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. "జడ్జిమెంట్స్ నన్ను కిందికి లాగలేవు, నేను నరకంలో నుంచి పోరాడి పైకి వచ్చా" అనే తన పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ ఫోటోలను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. తెలుగు వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దేవియాని తన నటనతో పాటు తన గ్లామర్ ప్రెజెన్స్‌తో అభిమానుల హృదయాలను గెలుచుకుంటోంది. 'అనగనగ' అనే వెబ్ సిరీస్‌తో తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె, ఆ సిరీస్‌లో తన సహజమైన నటనతో విమర్శకుల ప్రశంసలు పొందింది. ఆ తర్వాత 'సేవ్ ది టైగర్స్' వంటి సిరీస్‌లతో మోడ్రన్ హౌస్ వైఫ్ పాత్రలో కూడా మెప్పించింది. అయితే, దేవియాని తన నటనలో మాత్రమే కాకుండా వైవిధ్యభరితమైన పాత్రలను ఎన్నుకోవడంలోనూ ప్రతిభ చూపిస్తుంది. గ్లామర్ పాత్రలతో పాటు, సీరియస్ రోల్స్‌లోనూ తనదైన మార్కును సృష్టించిన దేవియాని, ఇటీవల విడుదలైన 'సైతాన్' వెబ్ సిరీస్‌లో వైలెంట్ రోల్ చేయడంలో కూడా సక్సెస్ అయ్యింది. నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్రలైనా, ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ఆమె దిట్ట. వెబ్ సిరీస్‌లు, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన స్టైలిష్ ఫోటోషూట్లతో నిత్యం చర్చనీయాంశం అవుతూ ఉంటుంది. ఈ తాజా ఫోటోషూట్‌లో దేవియాని బికినీ లుక్‌తో అదరగొట్టింది. సముద్రం తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోపై వచ్చిన కామెంట్లలో అభిమానులు ఆమె గ్లామర్ గురించి పొగడ్తల జల్లు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దేవియాని వెబ్ సిరీస్‌లకు మాత్రమే పరిమితమై ఉండకుండా, త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై కూడా మెరవాలని ఆశిస్తోంది. ఆమెకు టాలీవుడ్‌లో మంచి అవకాశాలు రావడం ఖాయం అని నెటిజన్లు భావిస్తున్నారు. దేవియాని తన టాలెంట్, గ్లామర్‌తో మరింత ఎత్తుకు చేరుకోవాలని అనుకుంటోంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986